# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

మంగళవారం 26 మార్చి 2024

సంపుటి.01 సంచిక.229




2 లో

## వేడుకల్లో పలు చోట్ల విషాద ఘటనలు

కేసీఆర్ హయాంలో ఒక్కగుంట కూడా ఎండలేదు

రైతులను కనీసం పట్టించుకునే నాథుడే లేడు

ప్రజా సమస్యలను పక్కదారి పట్టించారు

కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర పనులు చేస్తోంది

కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు ధ్వజం

# ఏ రైతును చూసినా.. ఆవేదన,కన్నీళ్లే



**వరంగల్:** కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర పనులు చేస్తోందని మండిపడ్డారు. హైదరాబాద్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. వరంగల్ జిల్లాలో పర్యటన చేసినప్పుడు రైతుల కళ్లల్లో ఆవేదన.. కన్నీళ్లు చూశామని తెలిపారు. సత్తమ్మ అనే మహిళ నాలుగు బోర్లు వేసినా చుక్క నీరు పడలేదని.. పైగా నాలుగు లక్షల రూపాయలు అప్పు అప్పు అయినట్లుగా ఆమె చెప్పిందని వెల్లడించారు. కేసీఆర్ హయాంలో అయితే ఒక్క గుంట కూడా ఎండ లేదని గుర్తుచేశారు. ఇప్పుడు కనీసం పట్టించుకునే నాథుడే లేడని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు.మరో వైపు రైతు బంధు రాకపోవడం, కరెంట్ సరిగ్గా లేక మోటార్లు కాలిపోతుంటే కూడా పట్టించుకుని నాథుడే లేరన్నారు.

## వచ్చే మూడు రోజులు మండే ఎండలు

ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ సూచన



హైదరాబాద్: మార్చి నెల మధ్యలోనే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. రెండుమూడు రోజుల క్రితం వరకు రాష్ట్రంలో అక్కడడక్కడ తేలిపాటి వర్షాలు కురవడంతో ప్రజలు ఊపిరిపీల్చు కున్నారు. అంతలోనే తెలంగాణ వ్యాప్తంగా ఎండలు భారీగ మండుతాయని హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న వాతావరణ శాఖ వెల్లడించింది. వచ్చే 2–3 రోజులు అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. మార్చి నెలలోనే ఎండలు తీవ్ర స్థాయిలో మండిపోతున్నాయి. ప్రజలు మధ్యాహ్న సమయంలో ఇంటి నుంచి బయటకు రావడానికి భయపడుతున్నారు.



## 17 స్థానాలకు బిఆర్ఎస్ ఎంపిక పూర్తి

2 లో

## ఫోన్ ట్యాపింగ్‌లో పోలీసుల దూకుడు



మాజీ ఇంటిలిజెన్స్ చీఫ్ కోసం వేట

అమెనికాలో ఉన్న మాజీ అధికారి

హైదరాబాద్,: తెలుగు రాష్ట్రాల్లోపెను సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజుకో కీలక విషయం బయటికొస్తోంది. ఇప్పటికే ఈ కేసులో ఎస్ఐబీ డీఎస్పీ ప్రణీత్‌రావు, మరో ఇద్దరు పోలీసు ఉన్నతాధికారులు భుజంగరావు, తిరుపతన్నను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ప్రణీత్‌రావు కస్టడీ ద్వారా కీలక విషయాలను రాబట్టడంలో దర్యాప్తు బృందం దూకుడుగా వ్యవహరిస్తోంది. అయితే ఈ వ్యవహారంలో ఏ1 నిందితుడిగా ఉన్న ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ టి.ప్రభాకర్‌రావు కోసం పోలీసులు వెతకడం మొదలుపెట్టారు. ఆయన అమెరికాలో ఉండటంతో పోలీసులకు ఒకింత కష్టమైంది. తాజాగా అందుతున్న సమాచారం మేరకు ఈ కేసులో బిగ్ అప్డేట్ వచ్చినట్లుగా తెలిసింది. ఈ కేసు వ్యవహారంలో ప్రభాకర్ రావు పోలీసు ఉన్నతాధికారికి టచ్‌లోకి వచ్చినట్లుగా సమాచారం. అమెరికా నుంచి ఓ ఉన్నతాధికారికి ప్రభాకర్ రావు కాల్ చేసినట్లు తెలుస్తోంది. క్యాన్సర్ చికిత్స కోసం తాను అమెరికాకు వచ్చానని.. జూన్ లేదా జులైలో తిరిగి హైదరాబాద్ వస్తానని ఫోన్‌లో చెప్పారని తెలుస్తోంది. ఆ ఉన్నతాధికారికి ప్రభాకర్ రావుకు మధ్య జరిగిన సంభాషణ ఇప్పుడు లీక్ అయ్యింది. 'ఇప్పుడు ప్రభుత్వం చెబితే మీరు ఎలా పనిచేస్తున్నారో అప్పుడు మేం కూడా ప్రభుత్వం చెబితే పనిచేశాం. ఎంతైనా మనం పోలీసులం.. మనం.. మనం ఒకటి. మా ఇళ్లల్లో ఎందుకు సోదాలు

మిగతా 2లో

## 'కేజ్రీవాల్‌ను జైల్లో పెట్టారు

**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా హెూలీ పండుగను జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ఢిల్లీ ప్రభుత్వ మంత్రి అతిషి మర్లెనా సోషల్ మీడియాలో ఓ పోస్ట్ షేర్ చేస్తూ హెూలీ ఆడబోమని ఆమ్ ఆద్మీ పార్టీ తేల్చి చెప్పింది. ఎందుకంటే క్రూరమైన నియంత ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను జైలులో పెట్టాడు. అతిషి సోషల్ మీడియా హ్యాండిల్‌లో ఒక పోస్ట్‌ను పంచుకున్నారు. ఇది విజయానికి చిహ్నం, క్రూరత్వంపై న్యాయానికి చిహ్నం. ఆమ్ ఆద్మీ పార్టీలోని ప్రతి నాయకుడు ఈ దుర్మార్గం, క్రూరత్వం, అన్యాయంపై పగలు రాత్రి పోరాడుతున్నారు.



# హెూలీ రోజు ఆ ప్రసాదం అందలేదంటే జనాభా లెక్కల్లో లేనట్టే..

**అడవుల జిల్లా ఆదిలాబాద్‌లో ఆదివాసీలు అత్యంత నియమ నిష్టలతో జరుపుకునే ప్రకృతి పండుగ హెూలీ. ఈ పండుగకు వాళ్లు చేసే సందడి అంతా ఇంతా కాదు. ఫాల్గుణ మాసం చంద్ర దర్శనం మొదలుకొని ఫాల్గుణ శుక్ల పౌర్ణమి వరకు వెన్నెల రాత్రుల్లో పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ ఎంతో సంబురంగా పండుగను జరుపుకుంటారు. పండుగకు నెల ముందు నుంచే ప్రకృతిలో దొరికే ప్రత్యేకమైన ఆకులు, పూలు తెచ్చి రంగుల్ని తయారుచేసుకుంటారు. పచ్చని ప్రకృతిలో లభించే స్వచ్ఛమైన గోగుపూల నుంచి తీసిన రంగులతోనే హెూలీ పండుగ జరుపుకోవడం గిరిజనుల సంప్రదాయం.**



హైదరాబాద్,: హెూలీ పండుగ అంటే రంగులు చల్లుకోవటం, కాముని దహనం ఇవి మాత్రమే మనకు తెలుసు కానీ.. ఆదివాసీ గిరిజనులకు ఇది ఎంతో ప్రత్యేకమైన పండుగ. ఈ పండుగ వెనుక తమ జీవన ఉనికి ఉన్నట్టుగా భావిస్తారు. తమ ఊరితో, అడవితో ఉన్న అనుబంధాన్ని నెమరువేసుకుంటూ.. తరతరాలుగా వస్తున్న ఆచారాలను పాటుస్తుంటారు. ప్రస్తుత కాలంలోనూ వారి తాతలనాటి ఆచారాలను కూడా అంతే శ్రద్ధగా పాటిస్తూ.. ఆశ్చర్యపరుస్తున్నారు. తాత ముత్తాతల నుంచి వచ్చే సంప్రదాయాలు, ఆనవాయితీలు మెల్లిగా కాలంతో పాటే కనుమరుగుతున్నాయి. కాంక్రీట్ జంగల్‌లో పక్కన ఉండే వ్యక్తి గురించే పట్టించుకునే తీరిక లేని మనుషులకు ఇక తాతల కాలం నాటి ఆచార వ్యవహారాలు కంటిన్యూ చేయటం కొంచెం కష్టమే. కానీ.. తరతరాల నుంచి వస్తున్న ఆచారాలను, సంప్రదాయాలను కాపాడుకోవటంలో ఆదివాసులు ముందుంటారు. అందులో భాగంగానే.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసి గిరిజనులు కొన్ని పంగులను తమదైన శైలిలో గొప్పగా జరుపుకుంటారు. ఈ క్రమంలోనే.. వాళ్లు పెట్టుకున్న కొన్ని నియమాలు, ఆచారాలు బయటి వ్యక్తులకు కొంచెం వింతగా అనిపిస్తుంటాయి. అలా.. ఈ హెూలీ పండక్కి కూడా వాళ్లకు ఓ వింతైన ఆచారం ఉంది. సంతోషమొచ్చినా, బాధొచ్చినా, పండుగొచ్చినా ఇలా ఏది వచ్చినా.. అందులో ఊరంతా పంచుకోవటం వాళ్ల ఆచారం.

ఊరంతా కలిసుంటేనే బలమని.. ఆదివాసీలు గట్టిగా నమ్ముతారు. ఊరు వదిలేసి వెళ్లిపోయిన వారిని తమ వాళ్లు కాదన్న నియమం ఉంటుంది. అయితే.. ప్రత్యేకంగా కాముని పౌర్ణమిని ఆదివాసీలు ఎంతో ఘనంగా జరుపుకుంటారు. స్వచ్ఛమైన ప్రకృతి రంగులతో ఆదివాసీలు ఆహ్లాదంగా హెూలీని జరుపుకుంటారు. అయితే.. ఎంతో ప్రత్యేకంగా జరుపుకునే ఈ ఒక్కరోజు.. గూడెంలో ఉంటే చాలు వాళ్లను తమ గ్రామస్థుడిగానే పరిగణిస్తారు. ఒకవేళ తమ గ్రామానికి చెందినవాళ్లయినా సరే.. హెూళి రోజున ఊరిలో లేకుంటే.. మాత్రం ఇక అంతే. వాళ్లను ఆ గూడెం లెక్కల్లో నుంచి తీసేస్తారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆదివాసీలు హెూలీ రోజున పాటించే వింత ఆచారం ఇదే.

అడవుల జిల్లా ఆదిలాబాద్‌లో ఆదివాసీలు అత్యంత నియమ నిష్టలతో జరుపుకునే ప్రకృతి పండుగ హెూలీ. ఈ పండుగకు వాళ్లు చేసే సందడి అంతా ఇంతా కాదు. ఫాల్గుణ మాసం చంద్ర దర్శనం మొదలుకొని ఫాల్గుణ శుక్ల పౌర్ణమి వరకు వెన్నెల రాత్రుల్లో పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ ఎంతో సంబురంగా పండుగను జరుపుకుంటారు. పండుగకు నెల ముందు నుంచే ప్రకృతిలో దొరికే ప్రత్యేకమైన ఆకులు, పూలు తెచ్చి రంగుల్ని తయారుచేసుకుంటారు. పచ్చని ప్రకృతిలో లభించే స్వచ్ఛమైన గోగుపూల నుంచి తీసిన రంగులతోనే హెూలీ పండుగ జరుపుకోవడం గిరిజనుల సంప్రదాయం. హెూలీ పండుగ జరుపుకోవడంలో ఆదివాసీల ఆచారం చాలా భిన్నంగా ఉటుంది. హెూలీ పండుగకి ఊరంతా ఒక్కటై రంగుల్లో మునిగి పోవడమే కాదు.. ఇది తమ ఊరిని లెక్కించే పండుగ కూడా. ఈ పండుగనే దురాడీ అని పిలుస్తారు. ఈ పండుగ వేళ.. గూడెంలో ఉండే ప్రతి కుటుంబం నుంచి రెండు కుడుకలు, కొద్దిపాటి చక్కెరను గ్రామ పెద్ద (పటేల్) ఇంటి వద్ద పెద్దలకు అందజేయాల్సి ఉంటుంది. ఈ పండగ రోజున గూడెంలో నివాసం ఉండే ఇళ్ల సంఖ్యతో పాటు కుటుంబాల

# రైతు సమస్యలు తీర్చడంలో ఘోరంగా విఫలం

**హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను తీర్చడంలో విఫలమైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు. మాజీ మంత్రులు దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, పెద్ది సుదర్శన్ రెడ్డిలతో క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలు తెలుసుకునేందుకు వెళ్లినట్లు తెలిపారు. లక్ష్మీభాయి తండాకు వెళ్లినప్పుడు రైతుల కళ్లల్లో కన్నీళ్లు, ఆవేదన తాము ప్రత్యక్షంగా చూశామన్నారు. ఒకరైతు సత్తెమ్మ పొలంలోకి వెళ్లి చూడగా 4 బోర్లు వేస్తే చుక్క నీరు పడలేదు. బావుల పూడిక తీసేందుకు క్రేన్లను అద్దెకు తీసుకుంటున్నారు. దాదాపు రూ.4 లక్షల రూపాయాలు అప్పు అయిందని, తమ దృష్టికి వచ్చిందన్నారు. లక్ష్మీ అనే రైతు 6 బోర్లు, జంకు 9 బోర్లు, శివశంకర్ 6 బోర్లు, విజయ 4 బోర్లు వేసినా నీళ్లు సరిగా రాక.. మరోవైపు ప్రభుత్వం నీళ్లు ఇచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని హరీష్ రావు. ఇంత జరుగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని, గత 10 ఏళ్లలో తమకు ఇలాంటి పరిస్థితి తొలిసారి వచ్చిందని తండా వాసులు చెప్పినట్లు గుర్తుచేశారు. హరీష్ రావు మాట్లాడుతూ.. 'కేవలం 3 నెలల కాంగ్రెస్ పాలన చూస్తే, ప్రజా సమస్యలు
వీరికి పట్టవని తేలిపోయింది. కాంగ్రెస్ పాలనలో 180 మంది రైతులు ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరం. కానీ ప్రజల దృష్టి మరల్చేందుకు చిల్లర ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభుత్వ నీటి నిర్వహణ లేక, రైతు బంధు రాకపోవడం, కరెంట్ ఎప్పుడు వస్తదో ఎప్పుడు రాదో తెల్వక రైతులపై ఆర్థిక భారం పడుతుందన్నారు. నీళ్లు లేక పంటలు ఎండపోవడం, వడగళ్ల వాన, అకాల వర్షాలతో మొత్తం 20 లక్షల ఎకరాలకు పైగా పంటలకు నష్టం వాటిల్లింది. రైతులను కలిసిన మంత్రి ఉన్నాడా. లేక రైతులకు ప్రభుత్వం ఉందని అధికారులను పంపించి అయినా భరోసా కల్పించారా అని ప్రశ్నించారు. గత 10 ఏళ్లలో కేసీఆర్ పాలనలో ఒక్కరైతు కూడా బోర్లు వేయలేదు. కానీ కాంగ్రెస్ వంద రోజుల పాలనలో బోర్లు వేసి అప్పులై ఆత్మహత్యలు, కొత్త మోటార్లు కొనుక్కోవడం, క్రేన్లు తీసుకొచ్చి ఖర్చు చేయడం చూస్తున్నాం. డబ్బులు చెల్లించాలని రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం నోటీసులు పంపిస్తోందని' ఓ వీడియోను సైతం ప్రదర్శించారు. సీఎం రేవంత్ రెడ్డికి తమకు సంబంధం లేదని అధికారులు చెప్పినట్లుగా ఉన్న వీడియోను హరీష్ రావు మీడియా ఎదుట ప్రదర్శించారు. రంగారెడ్డిలో అప్పులు కడతారా, లేక కేసులు పెట్టాలా అని బ్యాంకు అధికారులు ప్రజల్ని, రైతుల్ని వేధిస్తున్నారు. అందుకే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎలాంటి సూచనలు ఇవ్వకపోవడమే కారణమని చెప్పారు. రైతుల కోసం మేనిఫెస్టోలో పేర్కొన్న ఏ హామీని కూడా కాంగ్రెస్ అమలు చేయలేదని హరీష్ రావు ఆరోపించారు. 2 లక్షల రుణమాఫీ మోసం, రైతులకు, కౌలు రైతులకు ఏకరానికి రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12000, వరి పంటకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ పెద్ద దగా అని హరీష్ రావు మండిపడ్డారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు డీఏ 43.2%

హైదరాబాద్: వేతన సవరణలో భాగంగా ఆర్టీసీ ఉద్యోగులకు 43.2 శాతం కరువు భత్యం(డీఏ) ఖరారైంది. వేతన సవరణ అనంతరం ఉండే మూలవేతనంపై అంతమేర కరువు భత్యాన్ని లెక్కించి జీతంలో భాగంగా చెల్లించనున్నారు. ప్రభుత్వం సవరించిన ఇంటిఅద్దె భత్యం (హెచ్ఆర్ఏ) తాజా వేతన సవరణతో ఆర్టీసీ ఉద్యోగులకు కూడా వర్తించనున్న విషయం తెలిసిందే. హెచ్ఆర్ఏ భారీగా తగ్గిపోవటంతో ఉద్యోగుల వేతనంపై పెద్ద ప్రభావమే చూపనుంది. హెచ్ఆర్ఏలో కోత వల్ల, కొత్త జీతం ఆశించిన స్థాయిలో పెరగలేదని ఉద్యోగులు కొంత ఆందోళనతో ఉన్నారు. కానీ, ఇప్పుడు మెరుగైన కరువు భత్యం అందనుండటంతో.. ఆ వెలితి కొంత తీరినట్టేనని వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఆర్టీసీ ఉద్యోగుల డీఏ 82.6 శాతం ఉంది. ఇప్పుడు 2017 ఏప్రిల్ నాటి వేతన సవరణను అమలులోకి తెస్తున్నందున, అప్పటికి ఉన్న 31.1 శాతం డీఏ ఉద్యోగుల మూల వేతనంలో కలిసి పోతుంది. అది పోయిన తర్వాత 51.5 శాతం డీఏ ఉంటుంది. దాన్ని ఉన్నది ఉన్నట్టుగా మూలవేతనంపై లెక్కించరని తెలుస్తోంది. వేతన సవరణ పద్ధతిలో భాగంగా దాన్ని న్యూట్రలైజ్ చేసి కొత్త డీఏను ఖరారు చేస్తారు. ఆ లెక్క ప్రకారం.. తాజా డీఏ 43.2 శాతంగా తేలింది. ప్రభుత్వ ఉద్యోగులకు ఇప్పటికీ నాలుగు విడతల డీఏ బకాయిలు పేరుకుపోయి ఉన్నాయి.కానీ ఆర్టీసీ ఉద్యోగులకు మాత్రం అన్ని విడతల డీఏలు చెల్లించటం విశేషం. 2024 జనవరి విడతకు సంబంధించి 3.9 శాతాన్ని తాజా వేతన సవరణలో భాగంగా చెల్లించనుండటం విశేషం. గతంలో ఆర్టీసీ ఉద్యోగులకు ఏకంగా ఏడు విడతల డీఏ బకాయిలు పేరుకుపోయి ఉండేవి. అయితే కార్మిక సంఘాల ఒత్తిడి, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ కృషి ఫలితంగా తక్కువ సమయంలోనే ప్రభుత్వం డీఏ బకాయిలను చెల్లించింది. కొన్ని విడతలు మిగిలి ఉండగా, గత ఎన్నికల సమయంలో ప్రభుత్వం వాటిని కూడా ప్రకటించింది. దీంతో మొత్తం బకాయిలు క్లియర్ అయి ఇప్పుడు ఆర్టీసీ ఉద్యోగులకు తాజా విడత కరువు భత్యం కూడా అందబోతోంది.

# బిజెపిలో చేరిన గాలి జనార్ధన్ రెడ్డి పార్టీని విలీనం చూస్తూ ప్రకటన

**బెంగళూరు:** మూడోసారి అధికారం దక్కించుకోవాలని బిజెపి..లోక్ సభ ఎన్నికల్లో పక్కా వ్యూహంతో అడుగులేస్తోంది. ఈ క్రమంలో పలువురు ముఖ్య నేతలను పార్టీలో చేర్చుకుంటున్నారు. ఇప్పటికే పలువురు ఇతర పార్టీల నాయకులు బిజెపిలోకి వెళ్లి కండువా కప్పుకున్నారు. తాజాగా కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్దన్ రెడ్డి సొంత గూటికి వెళ్తున్నట్లు స్పష్టం చేశారు. సోమవారం మల్లేశ్వరంలోని బిజెపి కార్యాలయంలో రాష్ట్ర నేతల సమక్షంలో గాలి జనార్దన్ రెడ్డి కమలం పార్టీలో చేరబోతున్నానని వెల్లడించారు. తన పార్టీ.. కల్యాణ రాజ్య ప్రగతి పక్ష(కేఆర్‌పీపీ)ని బిజెపిలో విలీనం చేయనున్నట్లు ఆయన తెలిపారు. తనతోపాటు పార్టీ నేతలంతా బిజెపిలో చేరుతారని చెప్పారు. ఇటీవల ఢిల్లీలో హోంమంత్రి అమిత్ షాని కలిశారు. ఈ సందర్భంగా బిజెపిలో తన పార్టీ విలీన అంశంపై అమిత్ షాతో ఆయన చర్చించినట్లు తెలుస్తోంది. బిజెపికి బయట నుంచి మద్దతు ప్రకటించడం కంటే పార్టీని విలీనం చేయడానికి నేతలంతా ఏకగ్రీవంగా తీర్మానం చేశారని గాలి జనార్దన్ రెడ్డి తెలిపారు. బిజెపి అనేది మా రక్తంలోనే ఉందని.. మళ్లీ పార్టీలో చేరి సాధరణ కార్యకర్తగా పని చేస్తానన్నారు. మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని అయ్యేందుకు తాము కృషి చేస్తామని ఆయన చెప్పారు.

# ఫోన్ ట్యాపింగ్‌లో పోలీసుల దూకుడు

చేస్తున్నారు..?' అని సదరు ఉన్నతాధికారిని ప్రభాకర్ రావు ప్రశ్నించారు. దీంతో ఆయన చెప్పిన మాటలన్నీ విన్న ఆ ఉన్నతాధికారి.. 'మీరు ఏదైనా చెప్పదలుచుకుంటే అధికారిక మెయిల్‌కు పూర్తిగా సమాధానం రాసి పంపండి' అని బదులిచ్చారు. దీనికి స్పందించని ప్రభాకర్ రావు ఫోన్ చేయడం గమనార్హం. కాగా.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రభాకర్‌పై కేసు నమోదైన తర్వాత.. తిన్నగా ఆయన అమెరికా వెళ్లిపోయారు. ప్రభాకర్ ఆదేశాల మేరకే హార్డ్ డిస్కులను ప్రణీత్‌రావు ధ్వంసం చేసినట్లు విచారణలో నిగ్గు తేలింది. ప్రస్తుతం వాటిని రికవరీ చేసిన పోలీసులు.. డిస్కుల నుంచి సమాచారాన్ని రిట్రీవ్ చేస్తున్నారు. విపక్ష నేతలు, అధికారులు, ఇతరుల ఫోన్లను అనధికారికంగా ట్యాపింగ్ చేయడానికి ప్రభాకర్‌రావు ఆదేశాలే కారణమని భుజంగరావు, తిరుపతన్న వాంగ్మూలమిచ్చినట్లు సమాచారం. ఈ వ్యవహారం వెనక బీఆర్ఎస్‌కు చెందిన ఓ కీలక నేత ఉన్నట్లు విచారణలో తేలిపోయింది. ఈ కేసులో అరెస్టయిన ముగ్గురు కీలక నిందితులు విచారణలో చెప్పిన పేరు ప్రభాకర్‌రావు. ఆయన ఆదేశాలతో విపక్ష నేతల ఫోన్లను ట్యాప్ చేసినట్లు అంగీకరించినట్లు రిమాండ్ రిపోర్టు స్పష్టం చేస్తోంది. ప్రభాకర్‌రావు కూడా పాత్రధారి అని దర్యాప్తు అధికారులు ఖరారు చేశారు. సూత్రధారులు ఎవరనేది తెలియాలంటే ప్రభాకర్‌రెడ్డి అరెస్టు కావాల్సిందేనని చెబుతున్నారు. ఆయనను విచారిస్తే ఎవరి ఆదేశాల మేరకు ఫోన్ల ట్యాపింగ్ చేశారో స్పష్టత వస్తుందని భావిస్తున్నారు. ప్రధాన సూత్రధారులకు వ్యతిరేకంగా కేసు బలంగా ఉండాలంటే ప్రభాకర్‌రావు వాంగ్మూలం కీలకమని న్యాయనిపుణులు చెబుతున్నారు.





# 17 స్థానాలకు బిఆర్ఎస్ ఎంపిక పూర్తి

**హైదరాబాద్:** లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ దూసుకెళ్తున్నది. అన్ని పార్టీల కన్నా ముందే ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఇప్పటికే 16 స్థానాలకు అభ్యర్థులను ఖరాలు చేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. తాజాగా హైదరాబాద్ లోక్‌సభ స్థానానికి కూడా అభ్యర్థిని ఖారారు చేశారు. హైదరాబాద్ నుంచి గడ్డం శ్రీనివాస్ యాదవ్‌ను బరిలోకి దింపాలని నిర్ణయించారు. ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులను చర్చించిన తర్వాత కేసీఆర్ ఈ మేరకు ప్రకటించారు. దీంతో రాష్ట్రంలోని మొత్తం 17 పార్లమెంటు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించినట్లయింది. ఎన్నికల్లోనైనా, పార్టీ నిర్మాణంలోనైనా సామాజిక సమతూకం పాటించేది బీఆర్ఎస్ పార్టీయేనని మరోసారి నిరూపితమైంది. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ అన్ని వర్గాలకు అవకాశం కల్పించారు. బీసీలకు 6 పార్లమెంట్ స్థానాల్లో పోటీచేసే అవకాశాన్ని కల్పించారు. బీసీల్లోనూ మున్నూరుకాపులకు రెండు (జహీరాబాద్, నిజామాబాద్) పార్లమెంట్ స్థానాలు కేటాయించగా, చేవెళ్ల స్థానాన్ని ముదిరాజ్‌లకు, సికింద్రాబాద్‌ను గౌడ సామాజికవర్గానికి, భువనగిరి, హైదరాబాద్ స్థానాలను యాదవులకు కేటాయించారు. మహబూబ్‌నగర్, నల్లగొండ, మెదక్, మల్కాజిగిరి స్థానాలను రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించారు. వెలమ,





కమ్మ సామాజిక వర్గానికి ఒక్కో సీటును కేటాయించారు. రిజర్వ్ స్థానాల్లోనూ సమాన అవకాశాలు కల్పించారు. ఎస్టీల్లో ఆదివాసీ, మైదాన గిరిజనులకు సమానంగా సీట్లు ఇచ్చారు. ఆదిలాబాద్ స్థానాన్ని ఆదివాసీ గోండు గిరిజనులకు కేటాయించగా, మహబూబాబాద్ స్థానాన్ని మైదాన ప్రాంత గిరిజన లంబాడా గిరిజనులకు కేటాయించటం విశేషం. ఎస్సీ నియోజకవర్గాల్లో రెండు స్థానాలను మాదిగ (నాగర్‌కర్నూల్, వరంగల్)లకు, పెద్దపల్లి లోక్‌సభ స్థానాన్ని మాల సామాజిక వర్గానికి కేటాయించారు.
బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థుల జాబితాలో ఆదిలాబాద్- ఆత్రం సక్కు,మల్కాజిగిరి- రాగిడి లక్ష్మారెడ్డి,ఖమ్మం-నామా నాగేశ్వర్‌రావు, మహబూబాబాద్- మాలోత్ కవిత,కరీంనగర్- బోయినపల్లి వినోద్ కుమార్, పెద్దపల్లి- కొప్పుల ఈశ్వర్, మహబూబ్‌నగర్- మన్నె శ్రీనివాస్‌రెడ్డి, చేవెళ్ల- కాసాని జ్ఞానేశ్వర్, వరంగల్- కడియం కావ్య, జహీరాబాద్- గాలి అనిల్‌కుమార్, నిజామాబాద్- బాజిరెడ్డి గోవర్దన్, సికింద్రాబాద్- పద్మారావుగౌడ్, నాగర్‌కర్నూల్- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, భువనగిరి- క్యామ మల్లేశ్, నల్లగొండ- కంచర్ల కృష్ణారెడ్డి
మెదక్- వెంకట్రామిరెడ్డి, హైదరాబాద్- గడ్డం శ్రీనివాస్ యాదవ్‌లను ఖరారు చేశారు.

# లక్ష ఓట్ల మెజారిటీనే లక్ష్యం

అమరావతి: టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబు నాయుడు కుప్పంలో భారీ బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సభలో పాల్గొనేందుకు చుట్టుపక్కల జిల్లాలనుంచి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చారు. దీంతో రోడ్లన్నీ పసుపు మయంగా మారాయి. దేశం గర్వించేలా కుప్పం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని చంద్రబాబు వారికి హామీ ఇచ్చారు. పేదలు, మంచివాళ్లు ఎక్కడ ఉంటే నేను అక్కడ నుంచే పోటీ చేస్తానని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాపై విరుచుకుపడ్డారు. వైసీపీ ప్రభుత్వం చీకటి వ్యాపారాల పేరుతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందని చంద్రబాబు విమర్శించారు. "విశాఖను డ్రగ్స్, గంజాయి కేంద్రంగా మార్చేశారు. పేదలకు అన్నం పెట్టే అన్నాక్యాంటీన్లను రద్దు చేశారు. ఇకనుంచి పోలీసులు ఎన్నికల అధికారులు చెప్పినట్టే చేస్తారు. ఇక నుంచి మీ ఆటలు సాగవు. అధికారం అడ్డం పెట్టుకుని రౌడీయిజం



చేస్తున్నారు. ఖబర్దార్ జాగ్రత్తగా ఉండండి.. ఎన్నికలను సజావుగా జరగనివ్వండి. నోరు విప్పితే అని అబద్దాలే.. అన్నీ ఫేక్ వార్తలే. నా జీవితంలో ఇలాంటి రాజకీయాన్ని ఏనాడు చూడలేదు. కుప్పంలో లక్ష ఓట్ల మెజారిటీని లక్ష్యంగా పెట్టుకున్నాం. కుప్పం ప్రజలకు ఎంతో రుణపడి ఉన్నా. 40 ఏళ్లలో చేసిన అభివృద్ధిని ఐదేళ్లలో చేసి రుణం తీర్చుకుంటా. జగన్ పాలనలో ప్రతి ఒక్కరూ నష్టపోయారు. రాష్ట్రంలో ఏ ఒక్కరికీ రక్షణ లేకుండా పోయింది. రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో మనం గెలవాల్సిన అవసరం ఉంది. వైసీపీ చేసిన తప్పుడు పనులకు ఫ్యాన్ కనబడకుండ పోవాలి. ఒంటిమిట్టలో చేనేత కార్మికుడు సుబ్బారావు భూమిని లాక్కున్నారు. వైసీపీ నాయకుల భూదాహానికి ఓ కుటుంబం బలైంది. కొందరు కులాలు, మతాలు చూసి రాజకీయాల్లో పోటి చేస్తారు. పేదలు, మంచివాళ్లు ఎక్కడ ఉంటే అక్కడ నేను పోటీ చేస్తా.



# వేడుకల్లో పలు చోట్ల విషాద ఘటనలు

## రంగుల పండగ వేళ.. గుండె కోత!

రంగుల పండగ పలు కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. అప్పటివరకు ఉత్సాహంగా హెూలీ ఆడుకున్న పలువురు.. స్నానానికి సమీప నదులు, వాగులు, చెరువుల్లోకి దిగి.. నీటమునిగి విగతజీవులుగా మారారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏడుగురు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆరుగురు, రంగారెడ్డి జిల్లాలో ఇద్దరు, జగిత్యాల జిల్లాలో ఒకరు మృతి చెందారు. నారాయణపేటలో నీటి ట్యాంక్ కూలి ఓ చిన్నారి తుదిశ్వాస విడిచింది. మొత్తం 17 మంది మృతి చెందారు. ఈ ఘటనలతో ఆయా కుటుంబాలు కన్నీటి సంద్రంలో మునిగిపోయాయి.

నీళ్ల ట్యాంకు కూలి..

జిల్లా కేంద్రం నారాయణపేటలోని గోపాల్‌పేటలో నివాసం ఉంటున్న కొప్పు రమేశ్, మంజుల దంపతుల కుమార్తె లక్ష్మీప్రణతి(12) సోమవారం ఉదయం స్నేహితురాళ్లతో కలిసి రంగులు కలపడానికి ఇంటి సమీపంలోని వాటర్ ట్యాంకు వద్దకు వెళ్లింది. శిథిలావస్థలో ఉన్న ట్యాంకు కూలిపడటంతో పిల్లలంతా తీవ్రగాయాలతో పడిపోయారు. లక్ష్మీప్రణతికి బలమైన గాయాలు కావడంతో.. నారాయణపేట జిల్లా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే బాలిక మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మరో చిన్నారి హరిప్రియ కాలికి బలమైన గాయం కావడంతో మెరుగైన వైద్యం కోసం మహబూబ్‌నగర్ తరలించినట్లు వైద్యులు తెలిపారు.

# నరసాపురంలో రఘురామకు నిరాశ పార్టీ నేత శ్రీనివాసవర్మకే ప్రాధాన్యం

**ఏలూరు:** ఏలూరు, నరసాపురం లోక్‌సభ స్థానాలు, అసెంబ్లీ నియోజకవర్గాల్లో టీడీపీ,బీజేపీ,జనసేన కూటమి అభ్యర్థుల ఎంపిక దాదాపు పూర్తయ్యింది. నరసాపురం లోక్‌సభ బీజేపీ అభ్యర్థిగా భూపతిరాజు శ్రీనివాసవర్మను ఎంపిక చేసినట్లు పార్టీ అధిష్టానం ఆదివారం ప్రకటించింది. కైకలూరు బీజేపీ అభ్యర్థిగా డాక్టర్ కామినేని శ్రీనివాసరావు పేరు దాదాపు ఖరారైంది. ఇక జనసేన నుంచి పోటీ చేసే అభ్యర్థుల పేర్లను పార్టీ అధికారికంగా ప్రకటించింది. నరసాపురం లోక్‌సభ నుంచి కూటమి ఉమ్మడి అభ్యర్థిగా బీజేపీ పక్షాన రాష్ట్ర కార్యదర్శి, సీనియర్ నేత భూపతిరాజు శ్రీనివాస వర్మ అభ్యర్థిత్వాన్ని ఆదివారం రాత్రి అధికారికంగా ప్రకటించారు. ఈ స్థానం నుంచి పోటీకి నేతలు వర్మ, పాకా సత్యనారాయణ తదితరులు దరఖాస్తు చేసుకున్నారు. చివరకు సాధారణ కార్యకర్త నుంచి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పార్టీ అధ్యక్షుడిగా, పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎదిగిన శ్రీనివాసవర్మకు చాన్స్ ఇచ్చారు. సాధారణ కార్యకర్త గుర్తింపు ఇదే నిదర్శనమని, అందరిని కలుపుకుని పోవడం ద్వారా కచ్చితంగా నరసాపురం లోక్‌సభ స్థానం నుంచి గెలుపొందడం ఖాయమని శ్రీనివాసవర్మ ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, అమిత్ షా, రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి కృతజ్ఞతలు తెలిపారు. నరసాపురం లోక్‌సభ స్థానం నుంచి తాను పొత్తులో భాగంగా ఏ పార్టీ అయినా పోటీ చేయడం ఖాయమని సిట్టింగ్ ఎంపీ కనుమూరి రఘురామకృష్ణంరాజు విశ్వాసంతో ఉన్నారు. ఆయన పోటీ ఖాయమని కొందరు పందేలకు సైతం దిగారు. చివరి వరకు ఢిల్లీ బీజేపీ పెద్దలు రఘురామ వైపే ఉంటారని అందరూ భావించారు. దీనికి విరుద్ధంగా ఆయనకు పార్టీ పరంగా పోటీ చేసే అవకాశం చేజారింది. నరసాపురం పోటీకి తనకు అవకాశం రాకుండా సీఎం జగన్ అడ్డుపడ్డారని చెప్పారు. టిక్కెట్ రాకపోవడంతో ఆయన అభిమానులు తీవ్ర నిరాశతో ఉన్నారు. ఆది నుంచి సీఎం జగన్ అవినీతిపైన, ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపైన దండెత్తిన ఆయనకు అటు బీజేపీ గాని, ఇత ర పార్టీలు గాని అవకాశం లేకుండా చేయడం దారుణమని అంటున్నారు. నరసాపురం లోక్‌సభ స్థానం పరిధిలో ఆయన అభిమానులు సోమవారం
నిరసనలు వ్యక్తం చేసే అవకాశం లేకపోలేదు. టీడీపీ,జనసేన,?బీజేపీ పొత్తులో భాగంగా కమలం పార్టీకి నరసాపురం పార్లమెంట్, కైకలూరు స్థానాలను కేటాయించారు. కైకలూరులో రాజకీయ అనుభవం వున్న మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ వైపే బీజేపీ అధిష్టానం మొగ్గు చూపించింది. మూడు పార్టీల కూటమి ఏర్పడినప్పటి నుంచి డాక్టర్ కామినేని పేరు కైకలూరులో ఫిక్స్ అయినట్లేనని అంతా భావించారు. తాజా సమాచారం మేరకు కామినేని అభ్యర్థిత్వాన్ని దాదాపు ఖరారు చేశారు. ఒక దశలో ఏలూరు లోక్‌సభ స్థానం బీజేపీ పక్షాన ఆశించిన తపనా చౌదరిని ప్రత్యామ్నాయంగా కైకలూరు అసెంబ్లీ స్థానానికి వెళతారా అని పార్టీ పెద్దలు కోరారు. అయితే తాను ఎంపీ స్థానంలో మాత్రమే పోటీ చేస్తానని స్పష్టం చేశారు. కాని, టీడీపీ ఏలూరు లోక్‌సభ అభ్యర్థిగా పుట్టా మహేష్ కుమార్ యాదవ్ అభ్యర్థిత్వాన్ని ప్రకటించారు.
పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించిన అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థుల జాబితాను ఆదివారం రాత్రి అధికారికంగా విడుదల చేసింది. ఇప్పటికే ఆయా అభ్యర్థులను పార్టీ రాష్ట్ర కార్యాలయానికి పిలిచి ఎన్నికల నియమావళిని అందజేసి ప్రచారం చేసుకోవాలని పవన్ ఆదేశించారు. తాజాగా ఉంగుటూరు అసెంబ్లీ స్థానం నుంచి పత్సమట్ల ధర్మరాజు, పోలవరం నుంచి చిర్రి బాలరాజు, తాడేపల్లిగూడెం నుంచి బొలిశెట్టి శ్రీనివాసు, నరసాపురం నుంచి బొమ్మిడి నాయకర్, నిడదవోలు నుంచి కందుల దుర్గేష్ పోటీ చేస్తున్నట్లు జాబితా ప్రకటించారు. వీరంతా ఇప్పటికే క్షేత్ర స్థాయిలో ఉమ్మడి కూటమి అభ్యర్థులుగా ప్రచారంలో తలమునకలై ఉన్నారు.

## వైసీపీ నుంచి వచ్చినవాళ్లకు టికెట్లా బాబుగారూ..



తిరుపతి మాజీ ఎమ్మెల్యే, టీడీపీ మహిళా నేత సుగుణమ్మ భోరున విలపించారు. ప్రెస్‌మీట్లోనే కన్నీళ్లు పెట్టుకున్నారు. బాబూగారూ ఆలోచించండి అంటూ భావోద్వేగానికి గురయ్యారు. నిన్నటి దాకా ఏ పార్టీ మీద అయితే పోరాడామో.. ఆ పార్టీ నుంచి వచ్చిన వ్యక్తికి ఎలా మద్దతుగా నిలవాలని ప్రశ్నించారు. తిరుపతి టికెట్ విషయంలో మరోసారి పునరాలోచించాలంటూ విలేకర్ల సమావేశంలో సుగుణమ్మ భావోద్వేగానికి గురయ్యారు.


ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ ఏపీ రాజకీయాలు మారిపోతున్నాయి. ఒక పార్టీలో టికెట్ దక్కని నేతలు అవతలి పార్టీలోకి గోడ దూకి టికెట్ తెచ్చుకుంటున్నారు. దీంతో అప్పటి వరకూ తమకే టికెట్అని ధీమా ఉన్న అవతలి పార్టీ నేతలు దిక్కుతోచని స్థితిలో పడిపోతున్నారు. ఏం చేయాలో పాలుపోని స్థితిలో ఇంకో పార్టీలోకి మారడమో, లేదా ఇండిపెండెంట్‌గా పోటీ చేయడమో చేస్తున్నారు. ఈ రెండూ వీలుకాని పరిస్థితిలో భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. తిరుపతి మాజీ ఎమ్మెల్యే, టీడీపీ మహిళా నేత సుగుణమ్మ పరిస్థితి అలాగే ఉంది. తిరుపతి సీటును జనసేన పార్టీకి కేటాయించడంతో సుగుణమ్మ కన్నీళ్లు పెట్టుకున్నారు. అందులోనూ వైసీపీ నుంచి వచ్చిన వ్యక్తికి జనసేన పార్టీ టికెట్ కేటాయించడంతో ఏకంగా ప్రెస్‌మీట్లోనే సుగుణమ్మ భోరున ఏడ్చేశారు. అధినేత చంద్రబాబు తిరుపతి సీటును జనసేనకు ఇచ్చే విషయంలోపునరాలోచించుకోవాలని సుగుణమ్మ కోరుతున్నారు. సోమవారం తిరుపతిలో విలేకర్ల సమావేశం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ.. తిరుపతి అసెంబ్లీ స్థానాన్ని జనసేనకు కేటాయించడంపై అధినేత చంద్రబాబు మరోసారి ఆలోచించాలని కోరారు. పార్టీ కోసం అహర్నిశలు పనిచేశానన్న సుగుణమ్మ.. సీటు విషయమై చంద్రబాబు చేసిన సర్వేలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఎక్కడి నుంచో వచ్చినవారికి సపోర్ట్ చేయమంటే.. తాను అంగీకరించినప్పటికీ పార్టీ క్యాడర్ ఒప్పుకోవటం లేదని అన్నారు. అధికార వైసీపీపై నిత్యం పోరాటాలు చేస్తూ వచ్చామన్న సుగుణమ్మ.. ఆ పార్టీ నుంచి వచ్చిన వ్యక్తికి టికెట్‌ఇస్తే పార్టీ క్యాడర్ ఒప్పుకోవటం లేదని చెప్పారు. ఈ సందర్భంగానే భోరున విలపించిన సుగుణమ్మ.. తిరుపతి అభివృద్ధికి తమ కుటుంబం చేసిన సేవలను గుర్తుచేశారు. తిరుపతి టికెట్ విషయమై చంద్రబాబు మరోసారి ఆలోచిస్తారని నమ్ముతున్నానన్న ఆమె.. ఇండిపెండెంట్‌గా నిలబడే ఆలోచన తనకు లేదని చెప్పారు.

ఇక అసలు విషయానికి వస్తే చిత్తూరు నుంచి వైసీపీ తరుఫున ఎమ్మెల్యేగా గెలిచిన ఆరణి శ్రీనివాసులు.. ఇటీవల వైసీపీకి గుడ్ బై చెప్పి జనసేనలో చేరిపోయారు. చిత్తూరు టికెట్ వైసీపీ వేరే వ్యక్తికి కేటాయించటంతో శ్రీనివాసులు.. పవన్ కళ్యాణ్‌ను కలిసి ఆ పార్టీలో చేరారు. ఈ క్రమంలోనే ఆరణి శ్రీనివాసులకు తిరుపతి టికెట్ ఇచ్చింది జనసేన అధిష్టానం. పొత్తులో భాగంగా తిరుపతి సీటు జనసేనకు రాగా.. ఆ పార్టీ తరుఫున ఆరణి శ్రీనివాసులు పోటీ చేస్తున్నారు. అయితే తిరుపతి సీటును టీడీపీ నుంచి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ఆశించారు. అవసరమైతే జనసేనలో చేరి అక్కడి నుంచి పోటీ చేయాలని భావించారు. కానీ కాపు సామాజికవర్గం నేత అయిన శ్రీనివాసులకు జనసేన టికెట్ ఇచ్చింది. తిరుపతిలోని కాపు సామాజిక వర్గ ఓటర్ల లక్ష్యంగా ఆయనకు టికెట్ కేటాయించింది. అయితే శ్రీనివాసులకు టికెట్ ఇవ్వటంపై టీడీపీతో పాటు జనసేనలోని మరో వర్గం అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. మొన్నటి దాకా వైసీపీలో ఉన్న వ్యక్తికి టికెట్ ఇవ్వటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. వేరేవారికి టికెట్ ఇవ్వాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో వీరందరినీ కలుపుకుని శ్రీనివాసులు ఎలా ముందుకు వెళ్తారనేదీ ఆసక్తికరంగా మారింది.

# తిండిపెట్టొద్దు.. ఇంట్లోకి రానివ్వొద్దు'..

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటనలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కుప్పం పర్యటనలో చంద్రబాబు.. మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన చంద్రబాబు నాయుడు.. ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. తెలుగుదేశం పార్టీకి ఓటేస్తేనే మగవాళ్లను ఇంట్లోకి రానివ్వాలంటూ చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అలాగే కుప్పం నుంచి లక్ష మెజారిటీతో తనను గెలిపించాలని కోరారు.

ఏపీలో ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ.. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు దూకుడు పెంచారు. ఈ సారి సొంత నియోజకవర్గం కుప్పంలో లక్ష ఓట్ల మెజారిటీ లక్ష్యంగా చంద్రబాబు ప్రణాళికలు రచిస్తున్నారు. అందులో భాగంగా.. సోమవారం నుంచి రెండు రోజుల పాటు కుప్పంలో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలోనే మహిళలతో ముఖాముఖి నిర్వహించారు టీడీపీ అధినేత. ఈ సందర్భంగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కుప్పానికి వస్తే చాలు రీఛార్జ్ అవుతానన్న చంద్రబాబు.. కుప్పం నుంచి తన గెలుపును మరోసారి రెన్యువల్ చేయాలని కోరారు. ఈ క్రమంలోనే టీడీపీకి ఓటేస్తేనే ఇంట్లో మగవాళ్లకు తిండిపెట్టాలని మహిళలకు చంద్రబాబు సూచించారు. “ఇంట్లో మగవాళ్లు ఓటేయకుంటే తిండిపెట్టడం మానేయండి. ఎన్నికల రోజు చెప్పండి. తెలుగుదేశానికి ఓటేస్తే మన భవిష్యత్తు బాగుంటుంది. మన పిల్లల భవిష్యత్తు బాగుంటుంది. మన ఆరోగ్యం కూడా బాగుంటుంది. తెలుగుదేశానికి ఓటేస్తేనే ఇంట్లోకి రానిస్తాం. భోజనం పెడతామని చెప్పండి. ఎక్కడికీ పోరు” అంటూ చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వైసీపీ పాలనలో జేబ్రాండ్ పేరుతో నకిలీ మద్యం విక్రయించారన్న చంద్రబాబు.. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి



వస్తే తక్కువ ధరకే నాణ్యమైన మద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. దేశం గర్వించేలా కుప్పాన్ని తీర్చిదిద్దుతామని చంద్రబాబు చెప్పారు. ఏపీలో ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తే మహిళల ఆదాయం రెట్టింపు చేస్తామని అన్నారు. జగన్ మాదిరిగా రూ.10 ఇచ్చి.. రూ.100 లాక్కోమని.. సంపద సృష్టించి ఆదాయాన్ని పెంచుతామని అన్నారు. అవసరమైతే మహిళల కోసం ప్రత్యేకమైన చట్టాన్ని తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ పాలన అంతం కావాలంటే లక్ష మెజార్టీతో కుప్పంలో తనను గెలిపించాలని కోరారు. మరోవైపు మార్చి 27 నుంచి చంద్రబాబు ప్రజాగళం పేరుతో ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నారు. ప్రజాగళం పేరిట, ర్యాలీలు, రోడ్ షోలు నిర్వహిస్తారు. ఇప్పటికే మార్చి 31 వరకూ ఎన్నికల ప్రచార షెడ్యూల్ ఖరారు చేశారు. ఇప్పటికే రెండు విడతల్లో అభ్యర్థులను ప్రకటించిన చంద్రబాబు.. పెండింగ్ స్థానాలపై కసరత్తు చేస్తున్నారు. అలాగే జనసేన, బీజేపీ శ్రేణులతో కలిసి పోల్ మేనేజ్?మెంట్ పైనా ప్రణాళికలు రచిస్తున్నారు.



## కాంగ్రెస్ గూటికి కీలక నేత.. ఆయనకు ఇబ్బందేనా!

అధికార వైసీపీకి మరో షాక్ తగిలింది. ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ ఫ్యాన్ పార్టీ నుంచి పక్కపార్టీలోకి వెళ్లే నేతలు పెరుగుతున్నారు. తాజాగా నంద్యాల జిల్లాలో కీలక నేత ఒకరు కాంగ్రెస్ గూటికి చేరారు. నంద్యాల జెడ్పీటీసీ గోపవరం గోకుల్ కృష్ణారెడ్డి సోమవారం వైఎస్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నంద్యాల నుంచి కాంగ్రెస్ పార్టీ తరుఫున ఈయన పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏపీలో ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ అధికార వైసీపీ వీడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. సీట్ల కోసం ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉండటం వలన అసంతృప్త నేతలు పక్కపార్టీలోకి వలస పోతున్నారు. ఈ క్రమంలోనే ఉమ్మడి కర్నూలు జిల్లాలో అధికార వైసీపీ మరో షాక్ తగిలింది. నంద్యాల జిల్లాలోని నంద్యాల జెడ్పీటీసీ గోపవరం గోకుల్ కృష్ణారెడ్డి వైసీపీకి రాజీనామా చేశారు. ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల సమక్షంలో గోకుల్ కృష్ణారెడ్డి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వైఎస్ షర్మిల.. కృష్ణారెడ్డికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అయితే వైసీపీ కోసం ఎంతో కష్టపడినా ఫలితం లేదని.. అందుకే ఆ పార్టీని వీడినట్లు గోకుల్ కృష్ణారెడ్డి చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీలో చేరటం సొంతింటికి వచ్చినట్లు ఉందని చెప్పారు.

**కృష్ణారెడ్డి దెబ్బ ఆయనకేనా..!**

వైసీపీకి రాజీనామా చేసిన నంద్యాల జెడ్పీటీసీ గోకుల్ కృష్ణారెడ్డి.. వచ్చే ఎన్నికల్లో నంద్యాల నియోజకవర్గం అసెంబ్లీ టికెట్ ఆశించారు. వైసీపీ నుంచి నంద్యాల టికెట్ కోసం గట్టి ప్రయత్నాలే చేశారు. ఈ క్రమంలోనే నంద్యాల సిట్టింగ్ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి, ఆయనకు మధ్య విబేధాలు వచ్చాయి. వర్గ విబేధాల కారణంగా శిల్పా రవి లక్ష్యంగా గోకుల్ కృష్ణారెడ్డి బహిరంగ విమర్శలు చేస్తూ

**వైసీపీ కోసం ఎంతో కష్టపడినా ఫలితం లేదని.. అందుకే పార్టీని వీడినట్లు గోకుల్ కృష్ణారెడ్డి చెప్పుకొచ్చారు. కాంగ్రెస్‌లో చేరటం సొంతింటికి వచ్చినట్లు ఉందని చెప్పారు.**



వచ్చారు. ఇదే క్రమంలోనే లోకల్, నాన్ లోకల్ అంశాన్ని సైతం ఆయన తెరపైకి తెచ్చారు. శిల్పా నాన్ లోకల్ అని, తాను స్థానికుడిని అంటూ గోకుల్ కృష్ణారెడ్డి టికెట్ కోసం ప్రయత్నించారు. అలాగే స్థానికేతరుల చేతుల్లో నుంచి నంద్యాలకు విముక్తి కల్పించాలంటూ ఇటీవల ఆత్మగౌరవ యాత్రలు, మౌనయాత్రలు కూడా చేశారు. అయితే ఇంత చేసినా కూడా.. వైసీపీ అధిష్టానం ఈయన అభ్యర్థనను మన్నించలేదు. ఈ క్రమంలోనే వచ్చే ఎన్నికల్లో నంద్యాల నుంచి మరోసారి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికే వైసీపీ అవకాశం కల్పించింది. దీంతో అసంతృప్తికి గురైన గోకుల్ కృష్ణారెడ్డి.. కాంగ్రెస్ గూటికి చేరిపోయారు. ఆ పార్టీ తరుపున నంద్యాల నుంచి పోటీ చేసే అవకాశం కనిపిస్తోంది. అయితే మొన్నటి వరకూ వైసీపీలోనే ఉన్న గోకుల్ కృష్ణారెడ్డి ఇప్పుడు కాంగ్రెస్ తరుఫున పోటీకి దిగితే.. అది వైసీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్రారెడ్డికి ఇబ్బందిగా మారే అవకాశాలు ఉన్నాయి. నంద్యాల నుంచి టీడీపీ అభ్యర్థిగా మాజీ మంత్రి ఫరూక్ పోటీ చేస్తున్నారు. ఫరూక్ వైపు ముస్లిం సామాజికవర్గాలు మొగ్గు చూపి.. శిల్పా రవి, గోకుల్ కృష్ణారెడ్డి మధ్య వైసీపీ ఓట్లు చీలితే అది టీడీపీ అభ్యర్థికి లాభించే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ముగ్గురి వల్ల ఇబ్బందులు పడ్డా..

ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ కాకినాడ జిల్లాలో జనసేన పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఆ పార్టీ సీనియర్ మహిళా నేత, రాష్ట్ర కార్యదర్శి పోసపల్లి సరోజ.. జనసేన పార్టీకి గుడ్‌బై చెప్పారు. జనసేన పార్టీలో తన ఆత్మగౌరవం దెబ్బతిందన్న సరోజా.. ఆత్మగౌరవం దెబ్బతిన్న తరువాత పార్టీలో ఉండలేనని చెప్పారు. అందుకే పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, రాష్ట్ర కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. జనసేనలో ఆ ముగ్గురు నేతల వలన ఇబ్బందులు ఎదుర్కొన్నానని ఆరోపించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పోటీ చేస్తున్న కాకినాడ జిల్లాలో జనసేనకు బిగ్ షాక్ తగిలింది. జనసేన పార్టీకి, రాష్ట్ర కార్యదర్శి పదవికి పోసపల్లి సరోజా రాజీనామా చేశారు. కాకినాడ మాజీ మేయర్ అయిన సరోజ.. జనసేన నుంచి కాకినాడ రూరల్ టికెట్ ఆశించారు. అయితే ఆ టికెట్‌ను పవన్ కళ్యాణ్ పంతం నానాజీకి ప్రకటించారు. దీంతో పోసపల్లి సరోజా కన్నీళ్లు పెట్టుకున్నారు. పార్టీలో నిబద్ధతతో పని చేసిన వారికి విలువ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కోసం మొదటి నుంచి పనిచేస్తున్న పాత వారిని పక్కన పెట్టి కొత్త వారికి టికెట్లు ఇచ్చారని ఆరోపించారు. శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన తనకు కాదని.. కాపు వర్గానికి చెందిన నానాజీకీ సీటు ఇవ్వడం ఏంటని ఆమె ప్రశ్నించారు. సీటు ఇస్తామని చెప్పి ఘోరంగా అవమానించారని సరోజా వాపోయారు. జనసేన పార్టీలో మహిళలకు విలువ లేదన్న సరోజ.. కాకినాడ రూరల్‌లో పంతం నానాజీని ఓడించడమే తన లక్ష్యమని ప్రకటించారు. మరోపైపు జనసేన పార్టీలో నాదెండ్ల మనోహర్, హరిప్రసా ద్, చక్రవర్తి వలన తాను అనేక ఇబ్బందులు పడ్డానని సరోజా ఆరోపించారు. సమస్యలు చెప్పుకుందామని అనుకుంటే.. పవన్ కళ్యాణ్ చుట్టూ ఉన్న కాపు నేతలు అయన్ని కలిసేందుకు అవకాశం ఇవ్వరని ఆరోపించారు. తన ఆత్మగౌరవాన్ని దెబ్బతిందని.. అందుకే పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు. జనసేనకు కేటాయించిన 21 సీట్లలో ఒక్కటి కూడా శెట్టిబలిజ సామాజికవర్గానికి కేటాయించలేదని.. ఓడిపోయే సీటును మాత్రం మహిళా నేతకు అంటగట్టారని ఆరోపించారు. బీసీలకు ఎనలేని అన్యాయాన్ని జనసేన చేస్తుందని ఇంత జరుగుతున్నా పవన్ కళ్యాణ్ స్పందించకపోవడం దారుణమన్నారు. రాజమండ్రికి చెందిన గంటా స్వరూప భర్తతో పాటు పలువురు నాయకులు మరణించినా వారిలో ధైర్యం కల్పనకు జనసేనాని పట్టించుకోకపోగా వారిని ఓదార్చిన దాఖలాలు కూడా లేవన్నారు. మరోవైపు జనసేన పార్టీని నాదెండ్ల మనోహర్



ముంచేస్తున్నారని సరోజా ఆరోపించారు. జనసేనకు పోల్, బూత్ లెవల్ మేనేజ్‌మెంట్లు లేకపోవడానికి నాదెండ్ల మనోహర్ కారణమని విమర్శించారు. నాదెండ్ల మనోహర్ తెలుగుదేశం పార్టీ కోవర్టు అని సరోజ ఆరోపించారు. ఇప్పటికైనా పవన్ కళ్యాణ్ జరుగుతున్నదేమిటో గమనించాలని.. లేకపోతే పరిస్థితులు మరింత దిగజారుతాయని సూచించారు. ఇక జనసేన పార్టీకి రాజీనామా చేసిన సరోజ.. త్వరలోనే రాజకీయ భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానన్నారు. ఏ పార్టీలో చేరాలనుకునేదీ త్వరలోనే చెబుతానని అన్నారు.

## నాకు టికెట్ రాకపోవడానికి ఆయనే కారణం..

రాష్ట్రంలో బీజేపీ పోటీ చేస్తున్న ఆరు లోక్‌సభ స్థానాలకు అభ్యర్థుల్ని ప్రకటించింది. జాబితాలో అనూహ్యంగా ముగ్గురు చోటు దక్కించుకోగా, టికెట్ ఖాయమని భావించిన నరసాపురం ఎంపీ రఘురామకృష్ణరాజుకు నిరాశ ఎదురైంది. నరసాపురం నుంచి బీజేపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసవర్మకు టికెట్ దక్కింది. నరసాపురం లోక్‌సభ స్థానానికి ప్రస్తుత ఎంపీ రఘురామకృష్ణరాజు పేరు మొదటి నుంచీ పరిశీలనలో ఉంది. టీడీపీ, జనసేన చర్చల్లో కూడా ఆయన పేరే ఉంది. రెండు మూడు రోజుల నుంచే ఆయనకు టికెట్ ఇవ్వడం లేదని, శ్రీనివాసవర్మకు ఇస్తున్నారని సూచనలు వచ్చాయి. ఇప్పుడు అదే జరిగింది.

టీడీపీ, జనసేన పార్టీలతో పొత్తులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీకి కేటాయించిన 6 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. ఈ జాబితాలో నరసాపురం వైఎస్సార్‌సీపీ ఎంపీ రఘురామకృష్ణంరాజుకు చోటు దక్కలేదు. నరసాపురం లోక్‌సభ స్థానంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి భూపతిరాజు శ్రీనివాసవర్మకు టికెట్ కేటాయించారు. రాజకీయాలు క్రూరంగా ఉంటాయని తెలిసినప్పటికీ ఇప్పుడు ప్రత్యక్ష అనుభవంలోకి వచ్చిందని రఘురామరాజు వ్యాఖ్యానించారు. నరసాపురం టికెట్ రానందుకు తన అభిమానులు మనస్తాపం చెందవద్దని.. తాను ఎన్నికల బరిలో ఉన్నా, లేకపోయినా ఎన్డీయే విజయం సాధిస్తుందన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తాను రాజకీయాల్లోనే ఉంటానని, జగన్‌కు తగిన గుణపాఠం చెబుతానన్నారు. నరసాపురం పోటీకి తనకు అవకాశం రాకుండా సీఎం జగన్ అడ్డుపడ్డారని చెప్పారు. టిక్కెట్ రాకపోవడంతో ఆయన అభిమానులు తీవ్ర నిరాశతో ఉన్నారు. మొదటి నుంచి సీఎం జగన్ అవినీతిపైన, ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపైన దండెత్తిన ఆయనకు అటు బీజేపీ, ఇతర పార్టీలు గాని అవకాశం లేకుండా చేయడం దారుణమని అంటున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో కచ్చితంగా ప్రజాక్షేత్రంలో ఉంటానని నరసాపురం ఎంపీ రఘురామకృష్ణరాజు తెలిపారు. ఈ పరిణామాలపై ఎంతోమంది ఆందోళన వ్యక్తం చేస్తూ తనకు ఫోన్లు చేశారని, సందేశాలు పంపారన్నారు. తాను ఎలాంటి ఆందోళనలో లేనని, అలాగని ఆనందంగా ఉన్నాననీ చెప్పడం లేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి షాక్ ఇవ్వబోతున్నారని, రఘురామకృష్ణరాజుకు బీజేపీ నుంచి టికెట్ రానివ్వరని ముందే కొందరు చెప్పారన్నారు. జగన్ తనను డిస్క్వాలిఫై చేయాలని చూశారని.. జైల్లో చంపే ప్రయత్నం చేశారన్నారు. తన మతానికి చెందిన అధికారిని అడ్డం పెట్టుకొని, ఇక్కడి ప్రభుత్వ అధినేతలతో కుమ్మక్కై తనను అక్రమంగా అరెస్టు చేయించి జైల్లో చంపేందుకు చేసిన ప్రయత్నాలన్నింటిలో విఫలమయ్యారన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకుని లేపేయాలని చూశారని.. ప్రతి ఒక్కరికీ ప్రతిసారీ విజయం దక్కదన్నారు. తనకు టికెట్ రాకుండా తాత్కాలికంగా జగన్ విజయం సాధించారని.. అపజయాన్ని అంగీకరిస్తున్నానన్నారు. జగన్ ఇంత పని చేస్తారని తెలిసినా.. ఏ మూలనో ఒక నమ్మకం ఉండడంతో తేలికగా తీసుకున్నానన్నారు. గత నాలుగేళ్లుగా జగన్ అవినీతి, అక్రమాలు, అరాచకాలపై పోరాటం చేశానన్నారు. ప్రస్తుతం మూడు అడుగులు వెనక్కి వేస్తున్నానని.. రానున్న రోజుల్లో ప్రజాబలం, ప్రజల అండతో ప్రతి వ్యక్తి చేత ముందడుగు వేయించి, జగన్‌ను అథఃపాతాళానికి తొక్కకపోతే తన పేరు రఘురామ కాదన్నారు.

జగన్ ప్రభావం వల్ల నరసాపురం స్థానాన్ని తనకు కేటాయించలేదన్నారు. కొందరు బీజేపీ నేతలకు జగన్‌కు ఉన్న సాన్నిహిత్యం అందరికీ తెలిసిందేనని.. ఓ నేత ద్వారా టికెట్ రాకుండా అడ్డుకోగలిగినట్లు తెలిసిందన్నారు.



నరసాపురం నుంచి పోటీచేస్తానా? మరో స్థానం నుంచా అన్నదానికి కాలమే సమాధానం చెబుతుందన్నారు. జగన్ అనుకున్నది మాత్రం జరగనివ్వను అన్నారు. రానున్న ఎన్నికల్లో కచ్చితంగా కూటమి విజయం సాధిస్తుందని.. జగన్ చీప్ ట్రిక్స్ పనిచేయవన్నారు. పదవే అనుభవించాలని కోరిక ఉంటే, జగన్‌కు తలొగ్గితే.. నాలుగేళ్లపాటు ఢిల్లీలో ఉంటూ అజ్ఞాతవాసం గడపాల్సిన అవసరం ఉండేది కాదన్నారు. పనికిమాలిన వైఎస్సార్‌సీపీలో చేరి ప్రజలకు అన్యాయం చేశానని భావించడం వల్లే ప్రాణాలకు తెగించి పోరాటం చేశానన్నారు. అమరావతి రైతులకు చేసిన అన్యాయం, సొంత బాబాయిని హత్య చేయించిన వైనం, కోడికత్తి దాడి లాంటి ఆగడాలు చూసిన తర్వాత అంతరాత్మ అంగీకరించక జగన్‌పై తిరుగుబాటు చేశానన్నారు. మంచి ఆశయాలు ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబుతో కలిసి నడవాలనే ఉద్దేశంతో, ఎంతోమంది ఆదరాభిమానాలను కురిపిస్తున్నా.. టీడీపీ ఉండగా మరో పార్టీ ఎందుకని ఆలోచించానన్నారు. అదే దృక్పథంతో కొనసాగుతున్నానని.. గత్యంతరం లేని పరిస్థితుల్లో పార్టీలు కొన్ని నిర్ణయాలు తీసుకొని ఉండవచ్చన్నారు. దీన్ని మోసం, అన్యాయం అని తాను అనడం లేదని.. ప్రజల పక్షాన నిరంతరం ప్రశ్నించే గొంతు వినిపించే ప్రయత్నంలో ఉంటానన్నారు. పార్టీలు అన్యాయం చేసినా ప్రజలు అన్యాయం చేయరనే నమ్మకంతో ఉన్నానని.. కూటమి విజయం సాధించి చంద్రబాబు సీఎంగా ప్రమాణస్వీకారం చేశాక సమస్యలు ఉండవన్నారు. పక్క పార్టీలోనూ నిర్ణయాలను ప్రభావితం చేస్తున్న ప్రస్తుత పాలకపక్షాన్ని సమూలంగా నిర్మూలించడానికి ప్రజలతో కలిసి పోరాటం చేస్తానన్నారు.

## కుంగిన గామన్ బ్రిడ్జి..



తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు వైపు గామన్ వంతెనపై ఆదివారం సాయంత్రం ప్రకంపనల్లో వ్యత్యాసం రావడంతో టోల్‌ప్లాజా నిర్వాహకులు అప్రమత్తమయ్యారు. కొవ్వూరు–రాజమహేంద్రవరం మధ్య గోదావరిపై ఉన్న ఈ వంతెన 52వ స్తంభం వద్ద యాక్షన్ జాయింట్ బేరింగ్‌లో సమస్య తలెత్తిన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. దీంతో టోల్‌ప్లాజా మేనేజర్ రాజీవ్‌యాదవ్, సిబ్బంది ఆ ప్రదేశాన్ని పరిశీలించి ఒకవైపు ట్రాఫిక్ నిలిపివేశారు. ట్రాఫిక్ మళ్లింపుతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. వంతెనకు ఎలాంటి ప్రమాదం లేదని.. సోమవారం ప్రత్యేక నిపుణులు రానున్నారని, బేరింగ్‌లో సమస్య ఉందా లేదా అనే అంశాన్ని పరిశీలించి చర్యలు చేపడతామంటున్నారు. తూర్పుగోదావరి జిల్లా దివాన్‌చెరువు నుంచి కొవ్వూరు వరకూ గోదావరిపై నిర్మించిన గామన్ బ్రిడ్జి మళ్లీ కుంగింది. ఆదివారం సాయంత్రం గామన్ బ్రిడ్జిపై కొవ్వూరు నుంచి రాజమహేంద్రవరం వైపు వెళ్లే దారిలో 52వ స్తంభం జాయింట్ దగ్గర వంతెన అర అంగుళం మేర కుంగింది. వంతెనకు యాక్షన్ ఇచ్చే బేరింగ్‌లు మరమ్మతులకు గురికావడమే దీనికి కారణమని తేల్చారు. దీంతో కొవ్వూరు నుంచి రాజమహేంద్రవరం వైపు వెళ్లే దారిలో వాహనాలను నిలుపుదల చేశారు. రాజమహేంద్రవరం నుంచి కొవ్వూరు వైపు రెండు వైపుల వాహనాలకూ అనుమతివ్వడంతో ఈ దారిలో పెద్ద ఎత్తున ట్రాఫిక్ స్తంభిస్తోంది. ఇవాళ నిపుణుల బృందం వచ్చి సమస్యను పరిశీలించి మరమ్మత్తులు చేపట్టనుంది. గామన్ సంస్థ 2007లో వంతెన నిర్మాణ పనులు ప్రారంభించింది. విజయవాడ–విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ హైవేకు అనుసంధానంగా గోదావరిపై సుమారు రూ.808 కోట్లతో గామన్ బ్రిడ్జిని నిర్మించారు. 2015లో పుష్కరాల నిమిత్తం హడావుడిగా ప్రారంభించారు. అయితే ఆరంభంలోనే ఈ బ్రిడ్జి ఒకసారి కుంగింది. మళ్లీ ఇన్నేళ్లకు మరమ్మతులకు గురైంది. గామన్ బ్రిడ్జిపై ట్రాఫిక్ నిలిచిపోవడంతో పోలీసులు ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టారు. ఇవాళ ఉదయం నిపుణుల బృందం ఈ వంతెనను పరిశీలిస్తుందని గామన్ ఇండియా టోల్ ప్లాజా మేనేజర్ రాజీవ్ యాదవ్ తెలిపారు.

## రెడీమెడ్ బట్టల షాపుల్లో గుట్టుగా..

విశాఖలో పోలీసులు కాలేజీలో తనిఖీల చేశారు.. అయితే అక్కడ విద్యార్థుల దగ్గర ఈ సిగరెట్లు స్వాధీనం చేసుకున్నారు. వారు ఇచ్చిన సమాచారంతో రెడీమేడ్ బట్టల షాపుల్లో వీగిని విక్రయిస్తున్నట్లు తెలిసింది. వారి వద్ద వివిధ బ్రాండ్‌లకు చెందిన మొత్తం 700కుపైగా ఈ–సిగరెట్లు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.25లక్షల వరకు ఉంటుంది. వీటిలో విదేశీ సంస్థలకు చెందిన ఈ–సిగరెట్లు ఉన్నాయి. వీటిని ముంబైకి చెందిన అశోక్ అనే వ్యక్తి ద్వారా కొనుగోలు చేసినట్లు గుర్తించారు. విశాఖలో నిషేధిత ఈ–సిగరెట్లను పోలీసులు భారీగా పట్టుకున్నారు. రెండు షాపుల్లో విశాఖ త్రీ టౌన్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. మొత్తం 700కుపైగా ఈ–సిగరెట్లను స్వాధీనం చేసుకుని, షాపుల యజమానులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేశారు. విశాఖలో గంజాయి వినియోగానికి అడ్డుకట్ట వేయడంలో భాగంగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఇటీవల కొన్ని ఇంజినీరింగ్ కాలేజీలు, హాస్టళ్లలో తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో ఇద్దరు విద్యార్థుల వద్ద ఈ–సిగరెట్‌లు లభ్యమయ్యాయి. వారిని ప్రశ్నించగా.. సిరిపురం కూడలి సమీపంలోని దసపల్లాహిల్స్ వద్ద దేజావు రెడీమేడ్ షాపులో, సర్క్యూట్‌హౌస్ ఎదురుగా ఉన్న మీరా కలెక్షన్స్‌లో కొనుగోలు చేసినట్టు చెప్పాడు.

వెంటనే త్రీ టౌన్ పోలీసుల సహకారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఈ నెల 18న ఆయా షాపుల్లో నిర్వహించారు. మీరా కలెక్షన్స్‌లో పలు




బ్రాండ్‌లకు చెందిన 656 ఈ–సిగరెట్‌లు, దేజావు రెడీమేడ్ క్లాత్ షాప్‌లో మూడు వేర్వేరు బ్రాండ్‌లకు చెందిన 87 ఈ–సిగరెట్‌లు లభ్యమయ్యాయి. ఒక్కోటి రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు ఉంటాయని, సీజ్ చేసిన ఈ–సిగరెట్‌ల విలువ రూ.25 లక్షలు ఉంటుందని జాయింట్ సీపీ కె ఫకీరప్ప తెలిపారు. ఈ–సిగరెట్‌లో పొగాకు, నికోటిన్‌తోపాటు ఆరోగ్యానికి హాని కలిగించే రసాయనాలు ఉంటాయన్నారు. వీటిని రీఛార్జ్ చేసుకుని బ్యాటరీ సాయంతో వినియోగిస్తార న్నారు. వీటిని వినియోగించే వారితోపాటు ఈ–సిగరెట్ నుంచి వదిలే పొగను పీల్చేవారికి కూడా ఊపిరితిత్తులు వేగంగా దెబ్బతిని కాన్సర్‌కు దారితీస్తాయని తెలిపారు. ముంబై నుంచి వీటిని తెచ్చినట్లు గుర్తించగా.. ప్రధాన నిందితుడు ఆసుపత్రిలో అత్యవసర చికిత్స పొందుతున్నందున నోటీసులు ఇచ్చి వచ్చారు పోలీసులు.

# ఘనంగా "హోళీ" సంబరాలు.




వేగుచుక్క న్యూస్,

నిజామాబాద్, మార్చి 25:

జిల్లా వ్యాప్తంగా సోమవారం హెూళీ సంబరాలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. చిన్న, పెద్ద తేడా లేకుండా రంగులు చల్లుకొని తమ ప్రేమను, స్నేహాన్ని చాటుకున్నారు. నగరంలోని వినాయక్ నగర్, న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీ లో అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో హెూళీ వేడుకలు నిర్వహించారు.

బీజేపీ కార్యాలయంలో....

బీజేపి జిల్లా కార్యాలయంలో హోళీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ తో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో....

నగరంలోని ప్రెస్ క్లబ్ కమిటీ నేతృత్వంలో హెూళీ సంబరాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణ, కార్యదర్శి శేఖర్, కమిటీ సభ్యులు, జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.









